క్లుప్తంగా

ఓటరు నమోదుపై అవగాహన



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం ఘన్‌పూర్ గ్రామంలో ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండి ఓటరుగా నమోదు చేసుకోని వారి పేర్లు, ఇంటి నెంబరును నమోదు చేసుకుని, తహసీల్దార్ కార్యాలయంలో జాబితాను అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ధర్పల్లి: పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి అన్నారు. మండలంలోని గోవిందపల్లి గ్రామంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఏఎన్‌ఎంలు భారతి, గంగామణి అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

ఆస్పత్రి నిర్మాణానికి స్థల పరిశీలన



ధర్పల్లి: ధర్పల్లి సీహెచ్‌సీలో నూతన భవనాల నిర్మాణం కోసం శనివారం జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ.. జిల్లా పర్యటనలో భాగంగా వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు మరో వారంలో ధర్పల్లికి రానున్నారని తెలిపారు. ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలికంగా వేరే భవనాలకు మారుస్తామన్నారు. ఎంపీపీ సారిక హనుమంత రెడ్డి, సర్పంచ్ బాల్‌రాజు, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, రాజుపాల్‌రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: భారతదేశంలో, తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి శతాబ్ది వినాయక ఉత్సవాలు శ్రీ వైశ్యరత్న గణేష్‌మండలి(టానగల్లీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఉత్సవాలను జయప్రదం చేయాలని మండలి అధ్యక్షుడు చందూర్ ధర్మేంధర్‌గుప్తా తెలిపారు. శనివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 1923లో తన తాత చందూర్ దమ్మయ్యగుప్తా మొట్టమొదటిసారిగా ఇక్కడ గణపతిని నెలకొల్పారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): పండులను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రాము సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, నిర్వాహకుల వివరాలు పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- హెల్పింగ్‌హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు మట్టి గణపతులను అందజేస్తున్న కలెక్టర్





మంచిప్పలో మట్టి వినాయకులతో విద్యార్థులు.. సిరికొండలో గణపతులను పంపిణీ చేస్తున్న విద్యార్థులు



మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలతో మిట్టాపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సుభాష్‌నగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు పేర్కొన్నారు. నగరంలోని ఐడీఓసీలో శనివారం హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు మట్టి గణపతులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, ఏఓ ప్రశాంత్ ఉన్నారు.

సుభాష్‌నగర్/మోపాల్/సిరికొండ/డిచ్‌పల్లి: నగరంలోని పూసలగల్లిలో శనివారం సిరివెన్నెల గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకుడు రావుట్ల జనార్దన్ 1000 గణపతులను సొసైటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మోపాల్ మండలంలోని మంచిప్ప ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేయించారు. జ్ఞానోదయ ఉన్నత పాఠశాలలో మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు చేశారు. డిచ్‌పల్లి మండలంలోని మిట్టాపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు మట్టిగణపతులు తయారు చేశారు. సిరికొండలో కిడ్స్ పార్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతులను పంపిణీ చేశారు.

ఎండీఎం కార్మికుల సమ్మె నోటీస్ అందజేత



డీఈవో ఆఫీసులో సమ్మె నోటీసులు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఖలీల్‌వాడి: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్‌లు డీఈవోకు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఎండీఎం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం బంద్ చేసి, సమ్మె నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. నాయకులు సురేందర్ రెడ్డి, తుకారం, శేఖర్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించకపోవడంతో 20 నుంచి సమ్మె చేపడుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య పేర్కొన్నారు. నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమ్మె సందర్భంగా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు చక్రపాణి, నాయకులు రఘురాం నాయక్ పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిరావాలి



ధర్పల్లిలో మాట్లాడుతున్న నగేష్ రెడ్డి



ఇందల్‌వాయిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ధర్పల్లి: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూరల్ నియోజకవర్గం నుంచి వేల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్తున్నారన్నారు. నాయకులు పొలసాని శ్రీనివాస్, ఆర్మూర్ బాలరాజు,రవి,బాలనర్సయ్య,గంగారెడ్డి పాల్గొన్నారు.

ఇందల్వాయి: కాంగ్రెస్ విజయభేరి సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఇందల్వాయిలో శనివారం ఆయన మాట్లాడారు. నాయకులు నవీన్ గౌడ్, నాయకులు సుధాకర్, కర్సం మోహన్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు శనివారం ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, మీసాల మధుకర్‌రావు, జెడ్పీటీసీ సుమలతగోపాల్‌రెడ్డి, ఆకుల తిర్మల్, యూత్ నాయకులు సంజయ్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



సిరికొండ: మండలకేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల సిబ్బంది ఉన్నారు.

డెస్క్ బెంచీల వితరణ

సిరికొండ: మండలంలోని గోపితండా ప్రభుత్వ పాఠశాలకు పందిమడుగు గ్రామానికి చెందిన సెంట్రల్ కస్టమ్స్ అధికారి గోవింద్ 15 డెస్క్ బెంచ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు సన్మానించారు.

రోడ్డు పనులు ప్రారంభం



నిజామాబాద్ రూరల్: మండలంలో ఖానాపూర్‌గ్రామంలో శనివారం బీటీ రోడ్డు పనులను ఒకటవ డివిజన్ కార్పొరేటర్ పోల లలిత, గంగాధర్ ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు, స్వామి, అలుగ మోహన్, సాయిలు, జగన్‌యాదవ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి


నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్ట జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో శనివారం ప్రముఖ సంగీత విద్వంసురాలు భారతరత్న అవార్డు గ్రహీత ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుబ్బలక్ష్మి చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ సరిత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బలక్ష్మి ఆలపించిన ప్రఖ్యాత కీర్తనలను విద్యార్థులు ఆలపించారు. సిబ్బంది స్వప్నరాణి, అనిత పాల్గొన్నారు.

ఇంజినీర్లకు సన్మానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని రోటరీ కార్యాలయంలో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఇంజినీర్లను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

సీపీకి సన్మానం



ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్: నగరంలోని సీపీ కార్యాలయంలో సీపీ సత్యనారాయణను శనివారం విద్యార్థి సంఘాల నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు వేర్వేరుగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించారు. నాయకులు రమావత్ లాల్‌సింగ్, మహేష్ రెడ్డి, జైత్రాం రాథోడ్, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జేసీఐ వారోత్సవాలు



నిజామాబాద్‌నాగారం: నగరంలో జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన వారోత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా క్యూరియస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు చేసిన కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వీఎన్నార్ పాఠశాల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. జేసీఐ సభ్యులు జిల్కర్ నయన్, వినోద్, చంద్రశేఖర్, వీరబ్రహ్మం, విజయానంద్, లావణ్య, శ్రీహరి, పూర్ణ, శ్రీహరి, పెండోటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు ధర్మారం(బి)లో సంత ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ఆదివారం సంత (అంగడి)ను ప్రారంభించనున్నట్లు సర్పంచ్ పత్తి మమత ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ప్రతి ఆదివారం సంత కొనసాగుతుందన్నారు. వీడీసీ, గ్రామ యువత, ప్రజలందరు సహకరించి సంత ప్రారంభాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బుక్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లో కితాబ్ లవర్స్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి బుక్ ఫెయిర్ -2023 పుస్తక జాతర నిర్వహిస్తున్నట్లు అఖిలభారత రచయితల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

సుభాష్‌నగర్: నగరంలోని మార్కండేయ కమాన్ పక్కన రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మట్టి గణపతులను పంపిణీ చేయనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వినాయక్‌నగర్‌లోని తన నివాసం వద్ద మంచాల శంకరయ్య గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ మంచాల జ్ఞానేందర్ తెలిపారు. ప్రజలు సకాలంలో వచ్చి మట్టి వినాయకులను తీసుకెళ్లాల్సిందిగా వారు కోరారు.

ఆధ్యాత్మికం

జెండా బాలాజీ ఉత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ ఆలయ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 29 వరకు వేడుకలు కొనసాగనున్నాయి. ఆలయ వంశపారంపర్య అర్చకులు అజయ్ సంఘ్వాయి నివాసంలో ప్రత్యేక పూజలు అనంతరం జెండాను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం మందిరంలో జెండాను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ జాలిగాం గోపాల్, ఆలయ ఈవో వేణు, డైరెక్టర్లు మోర సాయిలు, నర్సింగ్‌రావు, రాముగౌడ్, అలువేలు మంగ, ఆలయ అర్చకుడు నాగరాజు, అంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం అందించాలి

నిజామాబాద్ అర్బన్: ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కల్యాణ్ డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించాలన్నారు. సోహెల్, దేవేందర్, అమిర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. నగరంలోని సంఘ భవనంలో శనివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను పటిష్టపరచాలని వారు డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు శాస్త్రుల దత్తాత్రిరావు, మదన్మోహన్, నారాయణ, లావు వీరయ్య, జార్జి, దీన సుజాన, శిర్ప హనుమాండ్లు, ప్రసాద్‌రావు, రాధాకృష్ణ, భోజారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి



సిరికొండలో అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీపీఐఎంఎల్ నాయకులు



మోపాల్‌లో ఎమ్మెల్యే పీఏకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు,నాయకులు

సిరికొండ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పేర్కొన్నారు. సిరికొండలో అంగన్‌వాడీల సమ్మె శనివారం ఆరో రోజు కొనసాగింది. సమ్మెకు సీపీఎంఎల్ (ప్రజాపంథా), ఐఎఫ్‌టీయూ నాయకులు మద్దతు తెలిపారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు శనివారం రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పీఏ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రమేష్ బాబు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్ పేర్కొన్నారు. నగరంలోని వర్ని చౌరస్తాలో సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహానికి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ.. నైజాం విముక్త స్వాతంత్ర్య అమృత్ మహోత్సవంలో భాగంగా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ విముక్తి ప్రసాదించారని తెలిపారు. ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ బూటకపు హామీలిచ్చారని, స్వరాష్ట్రంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నాయకులు రాగి నారాయణ యాదవ్, దుద్దుల గిరిబాబు, పట్టేవారు మారుతి, శ్రవణ్‌కుమార్ గౌడ్, సుందర్ సింగ్ రాథోడ్, రవికుమార్, రాజు నాయక్, శ్రీకాంత్, ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

విద్రోహ దినంగా జరపాలి

ఖలీల్‌వాడి: సెప్టెంబర్ 17ను తెలంగాణ విద్రోహ దినంగా నిర్వహించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వెంకన్న పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్ భవన్‌లో శనివారం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటానికి విద్రోహం తలపెట్టిన రోజుగా నిర్వహించాలని పార్టీ తరపున ప్రజలను కోరుతున్నామన్నారు. నాయకులు ఆల్గోట్ రవీందర్, సుధాకర్, సాయాగౌడ్, సంధ్యారాణి, కర్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జా తారకం వర్ధంతి సభ

ఖలీల్‌వాడి: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో శనివారం మాల మహానాడు, అఖిల భారత రైతు కూలి సంఘం, బుద్దిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో దళిత నేత, ప్రజా న్యాయవాది బొజ్జా తారకం ఏడో వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎండీసీ రిటైర్డ్ రిటైర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ పద్మారావు మాట్లాడుతూ.. బొజ్జ తారకం దళితుల కోసం, కార్మికుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రతిఒక్కరూ కుల రహిత, వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. నాయకులు ఎల్లయ్య, పాపయ్య, భూమయ్య, టీఎస్జీవోఎస్ అధ్యక్షుడు కిషన్ తదితనేలే పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి కృషి



నిజామాబాద్‌నాగారం: నగర కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేల సహకారంతో కృషి చేస్తానని నూడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి అన్నారు. నుడా పరిధిలోని అలీసాగర్, సిరిపూర్, కాలూరు, గూపన్‌పల్లి, గంగాస్థాన్‌లో శనివారం ఆయన పర్యటించారు. అభివృద్ధి పనులను సమీక్షించారు. ప్లానింగ్ అధికారి శ్యామ్ కుమార్, ఏఈ శంకర్, డిప్యూటీ ఈ ఈ ముస్తక్ అహమ్మద్, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,240		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	18	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	25	50	బీట్‌రూట్	35	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	35	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1
జవాన్(తెలుగు)- 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి-1.35,7.25
మార్క్ ఆంటోని(తెలుగు)-4.30
చాంగులే బంగారురాజా (తెలుగు)-10.20

స్క్రీన్-2
సోదర సోదరిమనులారా-11.00
బిచ్చగాడు-1.20,10.25
జవాన్(తెలుగు)-4.20
మార్క్ ఆంటోని(తెలుగు)- 7.30

స్క్రీన్-3
మార్క్ ఆంటోని(తెలుగు)-10.30
జవాన్(హిందీ)- 1.25,7.20,10.30
చాంగులే బంగారు రాజా -4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1
జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2
చాంగులే బంగారురాజా-12.00
బిచ్చగాడు(తెలుగు)-2.50
జవాన్(తెలుగు)- 5.40
జవాన్(హిందీ)-9.15

స్క్రీన్-3
రామన్న యూత్(తెలుగు)-12.50
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)-3.35,10.10
ఖుషి(తెలుగు)- 6.45

స్క్రీన్-4
మార్క్ ఆంటోని(తెలుగు)-10.25, 7.00
ది నన్-2(ఇంగ్లీష్)- 1.35
చాంగులే బంగారురాజా-4.10,10.10

దేవి మార్క్ ఆంటోని
నటరాజ్ జవాన్(హిందీ)
లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి
విజయ్ జవాన్(తెలుగు)